A1TV NEWS

ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 65 ఆదివారం - సెప్టెంబర్ 03 2023 పేజీలు 4. వేల :4 /

## డబ్ల్యా పిఆర్ఎస్ పేరు తో

# మున్సిపల్ ఖజానాకు గండి.




- నంద్యాల మున్సిపాలిటిలో అక్రమ నిర్మాణలకు అనుమతులు
- మున్సిపాలిటికి వచ్చేది కేవలం 20 శాతం భవన నిర్మాణ దరఖాస్తులు
- 80 శాతం డబ్ల్యూపిఆర్ఎస్ లాగిన్లకు పరిమితం
- గడువు దాటిన వెంటనే డీమ్డ్ అనుమతులు
- బ్లాక్ లిస్టో పెట్టినా మారని లైసెన్స్ డ్ సర్వేయర్లు
- పార్కు జోన్లు...ఇండస్ట్రీయల్ ఏరియాల్లో పెద్ద ఎత్తున అనుమతులు

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 02:

నంద్యాల: ప్రభుత్వం ప్రతి ప్రభుత్వము శాఖల్లో సంస్కరణలను తీసుకొని వస్తుంది. ప్రజలకు నేరుగా సేవలు అందేలా తీసుకొని వస్తున్న సంస్కరణలపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడింది. మున్సిపాలిటిల్లో వార్డు సచివాలయాలను తీసుకొని వచ్చి ప్రజలకు నేరుగా సేవలను అందిస్తుంది. నంద్యాల మున్సిపాలిటిలో కొందరు లైసెన్స్ డ్ సర్వేయర్లు మరియు డబ్ల్యూపిఆర్ఎస్ (వార్డు ప్లానింగ్ రెగ్యులైజేషన్ సెక్రటరీ)లు మిత్ర బృందంగా కొనసాగుతున్నారు. ప్రభుత్వం ఆదాయానికి గండి కొట్టిన లైసెన్స్ డ్ సర్వేయర్లను బ్లాక్ లిస్ట్ పెట్టినా వారిలో మార్పు రాలేదు. మున్సిపాలిటీల్లో భవన నిర్మాణ అనుమతులు కోసం ధరఖాస్తులు పట్టణ ప్రణాళిక విభాగానికి 20 శాతం మాత్రమే చేరుతున్నాయి. మిగిలిన 80 శాతం దస్త్రాలు డబ్ల్యూపిఆర్ఎస్ లాగిన్లకే పరిమితం అవుతున్నాయి. ధరఖాస్తులకు నిర్దేశించిన గడువు దాటిన తర్వాత అక్రమ మార్గాన టు బి డీమ్ డ్ అనుమతులు మంజూరు అవుతు న్నాయి. పార్కు జోన్లు, ఇండస్ట్రీయల్ ఏరియాల్లో పెద్ద ఎత్తున అనుమతులు మంజూరు అయిన నేపథ్యంలో అందిస్తున్న కథనం .

నంద్యాల మున్సిపాలిటిలో అక్రమ నిర్మాణాలపై సంద్యాల పట్టణ ప్రణాళిక విభాగం పర్యవేక్షణ కొరవడింది. నంద్యాల జిల్లా కేంద్రంలో అక్రమ అనుమతులు మంజూరవుతున్నా యి. గతంలో అక్రమ నిర్మాణాల అనుమతులను గుర్తించి. నోటీసులను జారీ చేశారు. నిర్మాణాల అనుమతుల కోసం ధరఖాస్తు చేసినా లైసెన్స్ డ్ సర్వేయర్లతోపాటు ఆయా యజమానులకు నోటీసులు జారీ అయ్యాయి. మొత్తం 38 నోటీసులు జారీ అయ్యాయి. అందులో 12 మంది లైసెన్స్డ్ సర్వేయర్లను బ్లాక్ లిస్టులో పెట్టారు. శ్రీనివాసరావు కరోనాలో మృతి చెందారు. ఆర్ నాగరాజు బ్లాక్ లిస్టు జాబితా లో ఉన్నా ఆయన ఐడి బ్లాక్ కాలేదు. ఆయా లైసెన్స్డ్ సర్వేయర్లతో మున్సిపల్ ఖజానాకు రూ. 45 లక్షలకు పైగా గండి పడినట్లు గుర్తించారు. భవన నిర్మాణాలకు అనుమ తుల సమయంలో ఖాళీ స్థలానికి 14 శాతం చెల్లించాల్సి ఉంటుంది. కొందరు 14 శాతంలో కొంత భాగాన్ని మాత్రమే చెల్లించగా మరి కొందరు పూర్తిగా చెల్లించకుండా మున్సిపల్ ఖజానాకు గండి కొట్టారు. జాబితాలో లైసెన్స్ డ్ సర్వేయర్లు ఎం. నాగిరెడ్డి, డి. నాగేంద్రుడు, ఏ రబ్బాని, ఆర్ నాగరాజు, మహమ్మద్ రఫిక్ బాష, శివరామకృష్ణ, శిరసాల మనోహర్, ఎర్రపోగు రాజేష్. షేక్ మహమ్మద్ రఫి, జె.వర ప్రసాద్, పి. ఇర్ఫాన్ బాషలు ఉన్నారు. శ్రీనివాసరావు మృతి చెందారు. ఆర్. నాగరాజు ఐడి ఇంకా కొనసాగుతుంది. తాజాగా భవన నిర్మాణాల దస్త్రాలు పూర్తి స్థాయిలో పట్టణ ప్రణాళికా విభాగానికి చేరకుండానే డబ్ల్యూపిఆర్ఎ ఎస్ లాగిన్లలో అనుమతులు మంజూరు అయిపోతున్నాయి.

ప్రధానంగా లైసెన్స్డ సర్వేయర్లు జోహాన్ రాజేష్ . దొనపాటి నాగేశ్వరరెడ్డి, నాగరాజు, చింతల వెంకట కృష్ణ, గాండ్ల జయకుమార్, తదితరుల ఐడిల నుంచి కొందరు



డబ్ల్యూపీఆర్ఎస్లకు వెళ్లి గడువు దాటిన తర్వాత డీమ్ అనుమతులు మంజూరు అయ్యాయి. ఆ అనుమతులతోనే బ్యాంక్ లోన్లు మంజూరు చేస్తున్నారు. బ్యాంక్ లోన్లకు లైసెన్స్డ సర్వేయర్లలో ఇద్దరు కీలక భూమిక పోషిస్తున్నారు. లైసెన్స్ సర్వేయర్లు డబ్ల్యూపిఆర్ఎస్ మిత్ర బంధంతో మున్సిపాలిటి ఖజానాకు గండి పడటమే కాకుండా రూ. లక్షల్లో చేతులు మారుతున్నాయి. నంద్యాల మున్సిపాలిటిలో 43 వార్డు సచివాలయాల్లో 39 మంది డబ్ల్యూపి ఆర్ఎస్ లు విధులు నిర్వహిస్తున్నారు. ఆయా డబ్ల్యూపిఆర్ఎస్ లాగిన్లపై మున్సిపల్ ఉన్నతాధికారులు దృష్టి సారిస్తే ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వస్తాయి

---

## రఘువీరారెడ్డితో కలిసి

# పుస్తకం రాసిన కేవీపీ...

## -ఆవిష్కరించిన దిగ్విజయ్ సింగ్

కాంగ్రెస్ సీనియర్ నేత కేవీపీ రామచంద్రరావుకు దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి మధ్య ఉన్న అనుబంధం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కేవీపీని వైఎస్సార్ ఆత్మ అంటుంటారు. ఈ నేపథ్యంలో, కేవీపీ తన మిత్రుడు వైఎస్సార్ పై పలు పుస్తకాలు రచించారు. తాజాగా 'రైతే రాజైతే' అనే పుస్తకాన్ని కేవీపీ... కాంగ్రెస్ సీనియర్ నేత రఘువీరారెడ్డితో కలిసి రచించారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమం హైదరాబాదులో జరిగింది. కాంగ్రెస్ జాతీయ నేత దిగ్విజయ్ సింగ్ ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేవీపీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వైఎస్ పై తాను నాలుగు పుస్తకాలు తీసుకువచ్చానని, వాటిలో మూడింటిని దిగ్విజయ్ సింగే ఆవిష్కరించారని వెల్లడించారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలన్నది వైఎస్ ఆకాంక్ష అని, దాన్ని మనం నిజం చేయాలని తెలంగాణ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. గతంలో వైఎస్ ఎలా ముందుకు వెళ్లాడో, అలాగే వెళితే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి విజయం తథ్యమని అన్నారు. తనను ఆంధ్రా వాడు అనుకోవద్దని, తన ఓటు తెలంగాణలోనే ఉందని, తాను తెలంగాణ మట్టిలోనే కలిసిపోతానని కేవీపీ స్పష్టం చేశారు. వైఎస్ పథకాలను, ఆయన ఆలోచనలను పుస్తకంలో పేర్కొన్నానని, తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం వాటిని నచ్చితే పరిశీలించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, రఘువీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



---

## నింగిలోకి దూసుకెళ్లిన

# ఆదిత్య ఎల్1..


## చరిత్ర సృష్టించబోతున్న ఇస్రో!

**సూర్యుడిపై అధ్యయనానికి ఆదిత్య ఎల్1ను ప్రయోగించిన ఇస్రో**

**ఆదిత్యను తీసుకెళ్లిన పీఎస్ఎల్వీ ఎల్1**

**భూమికి 15 లక్షల కి.మీ. దూరం నుంచి సూర్యుడిపై అధ్యయనం**

చంద్రయాన్-3 విజయం తర్వాత రోజుల వ్యవధిలోనే సూర్యుడిపై పరిశోధనలకు ఇస్రో సిద్ధమయింది. సూర్యుడిపైకి ఆదిత్య ఎల్1 ఉపగ్రహాన్ని ప్రయాగించింది. పీఎస్ఎల్వీ సీ57 రాకెట్ ఆదిత్యను తీసుకుని నిప్పులు చిమ్ముతూ నింగిలోకి ఎగసింది. శ్రీహరికోటలోని షార్ ప్రయోగ కేంద్రం నుంచి రాకెట్ ను ప్రయోగించారు. ఆదిత్య ఎల్1 ఉపగ్రహం నాలుగు నెలల పాటు ప్రయాణించి సూర్యుడి దిశగా లగ్రాంజ్1 పాయింట్ కు చేరుకుంటుంది. భూమికి 15 లక్షల కిలోమీటర్ల దూరం నుంచి సూర్యుడిని ఉపగ్రహం అధ్యయనం చేస్తుంది. సూర్యుడిపై సౌర తుపానులు, సౌర రేణువులు, దానిపై వాతావరణాన్ని అధ్యయనం చేస్తుంది. ఆదిత్యలో 7 పరిశోధన పరికరాలు ఉన్నాయి. ఇవి సూర్యుడి పొరలైన ఫోటో స్పియర్, క్రోమో స్పియర్, కరోనాను కూడా అధ్యయనం చేయనున్నాయి.



# "ఆడుదాం ఆంధ్ర" క్రీడా సంబరాలను విజయవంతం చేద్దాం.

## -జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి

ఆంధ్రప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 02:
"ఆడుదాం ఆంధ్ర" క్రీడా సంబరాలను విజయవంతం చేసేందుకు పకడ్బందీ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని ఆ మేరకు సిద్ధం కావాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి ఆర్గనైజింగ్ కమిటీలను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో "ఆడుదాం ఆంధ్ర" క్రీడా సంబరాలపై సంబంధిత అధికారులతో, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా క్షేత్రాధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో క్రీడా సంస్కృతిని పెంపొందించాలన్న ప్రధాన ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అక్టోబరు 2వ తేదీ నుండి నవంబర్ 8వ తేదీ వరకు "ఆడుదాం ఆంధ్ర" పేరిట క్రీడా పోటీలు నిర్వహించనుందన్నారు. క్రికెట్, బాడ్మింటన్, వాలీబాల్, కోకో, కబడ్డి వంటి క్రీడలతో పాటు ఇతర సాంప్రదాయ గ్రామీణ క్రీడలను కూడా మిళితం చేసి పోటీలు నిర్వహించాలన్నారు. ఈ పోటీలలో 15 సంవత్సరాలు నిండిన యువతను భాగస్వామ్యం చేయాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఈ క్రీడల్లో పాల్గొనకూడదని... కేవలం ఆర్గనైజర్లుగా మాత్రమే వ్యవహరించాలని ఆయన తెలిపారు. ఈ క్రీడా పోటీలకు సన్నద్ధమయ్యేందుకు పటిష్ట కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు.

ఇందుకు సంబంధించి ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు కమిటీలు ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల నిర్వహణకు అవసరమైన క్రీడా మైదానాలు, పిఈటిలు, పిడిఎస్, ఎంపైర్లను గుర్తించాలన్నారు. సచివాలయాల స్థాయి నుంచి... మండల, అసెంబ్లీ నియోజకవర్గ, జిల్లా స్థాయి వరకు వరకూ ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను నిర్వహించాలన్నారు. గ్రామ స్థాయి నుండి యువత పెద్ద ఎత్తున భాగస్వాములు అయ్యే విధంగా ప్రోత్సాహించాలని సూచించారు. గ్రామ స్థాయిలో యువజన సంఘాలను భాగస్వాములను చేసే విధంగా అదికారులు ప్రత్యేక చొరవ చూపించాలని సూచించారు. అవసరం అయితే జిల్లా స్ధాయిలో ఉన్న అదికారులు గ్రామాల్లో పర్యటించి క్రీడలకు ఉన్న ప్రాధాన్యతను వివరించి అవగాహనా కార్యక్రమాలను రూపొందించాలన్నారు.

అక్టోబర్ 2 నుండి 7 వరకు గ్రామ వార్డు స్థాయిల్లో, 10 నుండి 19 వరకు మండల స్థాయిల్లో, 22 నుండి 25 వరకు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిల్లో, 28 నుండి 31 వరకు జిల్లా స్థాయిలో, నవంబర్ 4 నుండి 7వ తేదీ వరకు రాష్ట్రస్థాయిలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు నిర్వహించాలని ప్రభుత్వం షెడ్యూల్ జారీ చేసిందన్నారు. క్రీడలకు సంబంధించిన కిట్లను ప్రభుత్వమే సరఫరా చేస్తుందన్నారు. ఈ మేరకు క్రీడలకు అనువైన మైదానాలు, క్రీడా మైదానాలు, పిఈటిలు, పిడిఎస్, ఎంపైర్లను గుర్తించాలని డీఈవో సుధాకర్ రెడ్డిని ఆదేశించారు. క్రీడా ప్రదేశాల్లో వైద్య శిబిరాలు నిర్వహించడంతోపాటు ఓఆర్హెచ్ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లను, ఏఎన్ఎం, ఆశా వర్కర్లను ఏర్పాటు



చేసుకోవాలని డిఎంహెచ్వో ను ఆదేశించారు. అలాగే ఆయా క్రీడా ప్రదేశాల్లో మంచినీటి వసతి, ఆహార పదార్థాల ఏర్పాటుకు ఆర్డబ్ల్యూఎస్, సివిల్ సప్లై, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్రీడాకారులకు సంబంధించి టి షర్ట్స్, షాట్స్, క్యాప్స్, బ్యానర్స్ తదితర ఏర్పాట్లకు సంబంధించి దాతల నుండి ఫండ్స్ సేకరణకు చర్యలు తీసుకోవాలని సిపిఓ ను ఆదేశించారు. సమావేశానికి గైరు హాజరైన ఆర్ఐఓ, డివిఈఓ, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులకు షో కాజ్ నోటీసులు జారీ చేయాలని జేసీ డిఎస్డిఓను ఆదేశించారు.

ఈ సమావేశంలో సెట్కూర్ సీఈఓ రమణ, క్రీడా ప్రాధికార సంస్థ ముఖ్య శిక్షకుడు రాజు, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవి చంద్రారెడ్డి, సిపిఓ వేణుగోపాల్, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసి భీమా వారోత్సవాలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 02 : భారతీయ జీవిత బీమా సంస్థ ఒకటి 1956న జాతీయ కరణం చేయడం జరిగినది, ఆ సందర్భంగా నంద్యాల భారతీయ భీమా శాఖ నంద్యాల నందు బ్రాంచ్ మేనేజర్ ఆధ్వర్యంలో వారోత్సవములు ప్రారంభమైనవి. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్
అధిపతి , దస్తగిరిరెడ్డి హాజ రై జ్యోతి ప్రజ్వాలన
చేసినారు, బ్రాంచ్ మేనేజర్ బి. పులి నాయక్ ,కేక్ కట్ చేయడమైనది, అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ ఎల్ఐసి సంస్థ ప్రజలకు మంచి సేవ చేస్తుందని వారి సర్వీసులు పాలసీదారులకు చాలా బాగున్నాయి అని ఎల్ఐసి ని కొనియాడారు, అనంతరం మేనేజర్ పుల్లి నాయక్ గారు మాట్లాడుతూ ఎల్ఐసి 1956 జాతీయకరణ చేసినప్పటి నుండి ప్రజల సొమ్ము ప్రజలకె అన్నా నినాదంతో ఏర్పడి, సంస్థ పెట్టుబడులు రోడ్స్ ,రైల్వే, ఎలక్ట్రిసిటీ ,నీటి ప్రాజెక్టులు, లాంటి ఎన్నో సంస్థలలో పెట్టుబడులు పెట్టి ప్రజలకు ఉపయోగకరమైన పనులు చేస్తుంది అని అన్నారు, అనంతరం ఏల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ సెక్రెటరీ,ఏ. రమేష్ బాబు మాట్లాడుతూ 1956



అప్పటి ఆర్థిక మంత్రి దేశ్ముఖ గారి చేతులకు జాతీయకరణ చేయాలని ఐదు కోట్లతో ప్రారంభమైన సంస్థ నేడు 42 లక్షల కోట్ల మూలధనం కలిగి 74 కోట్ల పాలసీదారులు కలిగి, 23 ప్రైవేటు సంస్థల ఉన్నప్పటికీ ఇప్పటికీ మార్కెట్లో నెంబర్ వన్ గా ఎల్ఐసి మాత్రమే ఉందని దానికి కారణం పాలసీదారుల శ సేవలు కారణంగా క్లైముల పరిష్కారంలో ముందు ఉండడం కారణంగా నెంబర్ వన్ గా ఉందని అన్నారు, అదేవిధంగా డెవలప్మెంట్ ఆఫీసర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగార్జున , ఏజెంట్ అసోసియేషన్ నాయకులు నాయకులు తిరుపాలు మేకల శ్రీనివాసరెడ్డి అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ ,సంతోష్ కుమార్, లక్ష్మీదేవి మేడం్టకల శ్రీనివాస్ రెడ్డి ఉమామహేశ్వర్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ సంతోష్ కుమార్ ,లక్ష్మీదేవి మేడం మాట్లాడారు ఈ కార్యక్రమంలో డెవలప్మెంట్ ఆఫీసర్స్, క్లాస్ మన్ ఆఫీసర్స్ క్లాస్ 3ఉద్యోగులు, ఏజెంట్ మిత్రులంద రుపాల్గొన్నారు, ఇట్లు ఏ .రమేష్ బాబు, ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ సెక్రటరీ.

# అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి చేయూత.

## - పేద కుటుంబాన్ని అందరూ ఆదుకోండి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 02 :
నంద్యాల పట్టణం పఠాన్ పేటలో ఓ పేద కుటుంభం షార్ట్ సర్క్యూట్ వల్ల సర్వం కోల్పోయారు.గత నెలలో జరిగిన సంఘటనలో ఇంటిలోని సామాన్లు అంతా కాలి పోయాయి.కట్టుబట్టలతో రోడ్డున పడ్డారు.కాయ కష్టం చేసుకునే వారిపై అగ్నిదేవుడు కోపానికి బలయ్యారు.విషయం తెలుసుకున్న ఏఐఎం ఐ ఎం పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు అక్బర్ హుస్సేన్ చలించిపోయారు.చిరు వ్యాపారం చేసుకొని జీవనం సాగించే ఆయన తన వంతు సహాయం చేయాలని అనుకున్నారు.మొదట అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరసిలించారు.మంటలు చలరెగడంతో పూర్తిగా సామాన్లు కాలిపోయాయి.తన వంతు సహాయంగా కుటుంభానికి అవసరమైన సామాగ్రిని ఆ కుటుంభానికి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాయ కష్టం చేసుకుని జీవనం సాగిస్తున్న ఆ కుటుంభం షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిన ప్రమాదంలో సర్వం కోల్పోవడం బాధాకరం అన్నారు.పేద కుటుంభం కావడంతో మానవతా దృక్పథంతో నాకు చేతనైన సహాయం చేసి అడుకున్నానని పేర్కొన్నారు.పట్టణంలో ఎందరో వున్నవారు వున్నారు.సహాయం చేయదలచే వారు సహాయం చేసి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.ఆయన వెంట న్యామత్ సమీర్ బాషా,ఖాజా మొహిద్దిన్ సాయబ్ తదితరులు పాల్గొన్నారు.




## అగ్ని ప్రమాద బాధితులకు రూ 10,వేల ఆర్థిక సహాయం పంపిణీ.


### -రెండు పక్క గృహాల మంజూరు.

ఆంధ్ర ప్రగతి రుద్రవరం సెప్టెంబర్ 02:
మండలంలోని మందలూరు గ్రామంలో శు క్రవారం జరిగిన అగ్నిప్రమాదంలో గుడిసెలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు రూ5000 చొప్పున రెండు కుటుంబాలకు రూ 10,వేల ఆర్థికసహాయాన్ని వైసిపి నాయకులు అందజేశారు. శనివారం నాడు గ్రామ సర్పంచ్ నిర్మలాదేవి, మండల ఉపాధ్యక్షుడు వీర శంకర్ రెడ్డి, వైసిపి నాయకుడు శ్రీనివాసరెడ్డి, వీఆర్వో పక్రుద్దీన్, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ ఆనంద్, వైసిపి నాయకులు అస్సా న్ , గొల్ల బాలుడు, చేతుల మీదుగా అగ్ని ప్రమాద బాధితులు సుంకులమ్మ భర్త దస్తగిరి, సిద్ధమ్మ భర్త గంగన్న, లకు 10,వేల ఆర్థిక సహాయంతో పాటు ప్రభుత్వం తరపునుంచి రెండు పక్క గృహాలు మంజూరు చేయించడం జరిగిందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు



## మహానంది ఆలయ ప్రాంతంలో ఎలుగుబంటి సంచారం.

ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 02:
మహానంది ఆలయ ప్రాంతంలో శనివారం తెల్లవారుజామున ఎలుగుబంటి సంచరించినట్టు స్థానికులు తెలిపారు. దీనిని గమనించి అప్రమత్తమైన ఆలయ సిబ్బంది స్థానికుల సహాయంతో దానిని పారద్రోలే ప్రయత్నం చేశారు. ఆలయ సమీపంలోని ఒక వసతి గృహానికి పక్కన ఉన్న పంట పొలాల్లోకి వెళ్లినట్లు తెలిపారు. ఆలయ పరిసర ప్రాంతాల్లోని సంచరిస్తుందని భక్తులను అప్రమత్తం చేశామని ఆలయ వర్గాలు పేర్కొన్నాయి. అటు విశాఖ ఉన్నతాధికారులకు కూడా సమాచారం అందించామని దానిని బంధించడానికి మరియు స్థానికులకు భక్తులకు ఇబ్బంది లేకుండా అటవీశాఖ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.




# జగనన్న లేఔట్లలో ఆర్చీలు, గృహ నిర్మాణాలు నిర్దేశిత గడువులోపు పూర్తి కావాలి.

## - -ఈ క్రాఫ్ బుకింగ్ తో పాటు ఈ కేవైసీ పూర్తి చేయండి - -అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్

ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 02:
జగనన్న లేఔట్లలో గృహ నిర్మాణాలతో పాటు ఆర్చీలు, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాల పనులు లక్ష్యం మేరకు నిర్దేశిత గడువు లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి సంబంధిత కార్యదర్శులతో కలిసి ఏపీ సెక్రటేరియట్ నుండి వర్చువల్ విధానంలో రెవెన్యూ అంశాలైన రీ సర్వే, 4జి టవర్స్, జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ, జగనన్నకు చెబుదాం, వ్యవసాయ శాఖ, మిల్లెట్ ప్రోత్సాహకం, జగనన్న పాల వెల్లువ, పశు సంవర్ధక శాఖ, పంచాయితీరాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్ కింద ప్రాధాన్యతా భవనాల పురోగతి, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జెసిలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

కలెక్టర్ ఛాంబర్ నుంచి జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య తదితరులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

సిఎస్ విసి అనంతరం జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ ఆరుతడి పంటలు వేసుకునేలా ప్రోత్సహించాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. సాగు చేసిన పంటలకు ఈ నెల 15 లోపు ఈ క్రాఫ్ బుకింగ్ తో పాటు ఈ కేవైసీ పూర్తి చేయాలన్నారు. జగనన్న లేఔట్లలో లక్ష్యం మేరకు గృహ నిర్మాణాలు పూర్తి చేయడంతో పాటు ఆర్చీల నిర్మాణాలు పూర్తి కావాలని కలెక్టర్ హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాల పనులు కూడ నిర్దేశిత గడువు లోపు పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. రీ సర్వే గ్రామాల్లో నిర్దేశించబడిన లక్ష్యాలను క్షేత్ర స్థాయి గ్రౌండ్ ట్రూతింగ్, విలేజ్ సర్వేయర్ లాగిన్, తహసీల్దార్ లాగిన్, ఫైనల్ ఆర్ ఓ ఆర్, రాళ్ళు నాటే కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోపు పూర్తి చేసేలా ప్రణాళికా బద్ధంగా అధికారులు పని చేయాలని సూచించారు. స్పందన అర్జీలను, జగనన్నకు చెబుదాం రెవెన్యూ గ్రీవెన్స్ అర్జీలను సకాలంలో బియాండ్ ఎస్ఎల్ఏ లో వెళ్లకుండా నాణ్యతగా, అర్జీదారుని సంతృప్తి మేరకు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు.



# నంద్యాలలో" జన సేన" పార్టీ కార్యాలయం ప్రారంభం.

**- ప్రజల సమస్యలపై పోరాడే గొప్ప వ్యక్తి పవన్ కళ్యాణ్. - రక్తదానం అన్ని దానల్లో విశిష్టమైంది.**

**- పట్టణంలో యువత బైక్ ర్యాలీ. ...యువత రక్తదానం.- 600 జన సేన యువతకు కిట్లు పంపిణీ.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 02 :

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభంజనం సృష్టిస్తున్న జన సేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రభంజనం నంద్యాలలో మొదలైంది.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో జన సేన పార్టీ కార్యాలయాలు ఒక్కొక్కటి ప్రారంభం అవుతున్నాయి.నంద్యాల పట్టణంలో మున్సిపల్ కార్యాలయం సమీపంలో కొణిదెల నాగ బాబు ఆదేశాల మేరకు కవల సోదరులు చందు,సుందర్ లు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా అంగరంగ వైభవంగా జన సేన పార్టీ కార్యాలయాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. కవల సోదరుల తల్లి రాచమడుగు లక్షిదేవి చేతుల మీదుగా ప్రారంభించారు.అంతకు ముందు భారీగా యువత పట్టణ పురవీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు.కాబోయే ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.జన సేన పార్టీ కార్యాలయం వద్దకు చేరుకున్న యువత కార్యాలయంలో పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా కేకు కట్ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం కు ముఖ్య అతిథిగా సీనియర్ న్యాయవాది వెదుర్ల రామచంద్రా రావు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం అన్ని ధానల్లో కంటే విశిష్టమైంది అన్నారు.రోడ్డు ప్రమాదాలు,ప్రసవ సమయంలో రక్తం దొరకక ఎందరో చనిపోతున్నారని అన్నారు.రక్తదానం చేయడం వల్ల మరొకరికి పునర్జన్మ ఇచ్చిన వారమైతామని పేర్కొన్నారు.యువత ప్రతి ఏడాది మూడు సార్లు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.దేశంలో గొప్ప వ్యక్తిగా పేరు సంపాదించుకున్న పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా యువత 100 యూనిట్ల రక్తదానం చేయడం గొప్ప విషయం అన్నారు. పవన్ కళ్యాణ్ సోదరుడు చిరంజీవి ప్రజారాజ్యం ఏర్పాటు చేసి ప్రజల మన్ననలు పొందారు అన్నారు.సామాన్య కుటుంబంలో పుట్టిన పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో అడుగుపెట్టి కిడ్నీ రాకెట్ బయట పెట్టడంతో ప్రభుత్వంలో కదలిక వచ్చిందని అన్నారు.వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇసుక ను బంద్ చేస్తే వాటి పై ఆధార పడ్డ కుటుంభాలకోసం పోరాటం చేయడం వల్ల ప్రభుత్వం దిగి వచ్చి ఇసుకను విడుదల చేసిందని పేర్కొన్నారు. మైన్స్ అక్రమ రవాణా బయటికి తీసుకొచ్చారని అన్నారు.కర్నూల్ లో సుగాలి ప్రీతి సంఘటన వెలుగులోకి తీసుకొని రావడంతో చర్చనీయాంశంగా మారిందని అన్నారు.ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి పవన్ కళ్యాణ్ అని అభివర్ణించారు.అనంతరం నంద్యాల జన సేన పార్టీ ఇంచార్జీ లు కవల సోదరులు చందు,సుందర్ లు స్వస్థలం నంద్యాల దేవనగర్ ప్రాంతం.ఇద్దరు హైదరాబాద్ లో సాఫ్ట్వేర్ ఉద్యోగాలు చేస్తున్నారు.చిన్నతనం నుంచి కొణిదెల కుటుంభానికి వీరాభిమానులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తి రీత్యా సాఫ్ట్వేర్ ఉద్యోగాలు చేసే మాకు మంచి అవకాశం లభించడంతో జన సేన పార్టీలో చేరామన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా జన సేన అధినేత పవన్ కళ్యాణ్ కు ప్రజలు,యువత ఆదరిస్తున్నారని అన్నారు.పవన్ కళ్యాణ్ ప్రశ్నిస్తున్నారు ,ఎన్నో విషయాలు వెలుగుచూస్తున్నాయి అన్నారు.వైసిపి పార్టీ చేస్తున్న అరాచకాలను దైర్యం ఎదురుకుంటు వారాహి యాత్ర విజయవంతం అయిందని అన్నారు.నంద్యాలలో అంచలంచెలుగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు.పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం,బైక్ ర్యాలీ నిర్వహించి కేక్ కట్ చేశామని పేర్కొన్నారు.రక్తదానం 100 యూనిట్ల రక్తదానం యువత చేసిందని అన్నారు.పార్టీ ఆదేశాల మేరకు యువతకు జన,సేన కిట్లు 600 పంచామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బోయ రామకృష్ణ,జన సేన నాయకులు సాయి ప్రదీప్ రెడ్డి,బాబా ఫకృద్దిన్,ఫరూక్,సుంకన్నా,సర్దార్,రవి,చిన్న,సంజీవరాయుడు,అభి,మల్లికార్జున,మదు,మద్దిలేటి,లోకేష్,ఈశ్వర్,జీవన్,లోహిత్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# డా. వైయస్ ఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన ఎంపీ, ఎమ్మెల్సీ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 02:

నంద్యాల ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి నివాసంలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా పార్లమెంట్ సభ్యులు పోచ బ్రహ్మానందరెడ్డి ఎమ్మెల్సీ ఇషాక్ భాష, రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ పి పి నాగిరెడ్డి, ఆయన చిత్రమటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు అనంతరం పట్టణంలోని శ్రీనివాస్ సెంటర్ సాయిబాబా నగర్ చమకాలువ సెంటర్లో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి జోహార్ వైయస్ఆర్ అంటూ నినాదాలు చేశారు.



ఈ సందర్భంగా ఎంపీ ఎమ్మెల్సీలు మాట్లాడుతూ దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా నేడు ఆయనకు నివాళులు అర్పించడం జరిగింది ముఖ్యంగా సంక్షేమ పథకాలు అంటే గుర్తుకొచ్చేది ఆయన. బడుగు బలహీన వర్గాలకు గూడునిచ్చి ఫించనుతో వారికి ఆకలి తీర్చాడు. ఆరోగ్యశ్రీతో ఎందరికో పునర్జమ్మ అందించాడు. ప్రజల హితం కోరిన వైఎస్ రాజశేఖరరెడ్డి మహానేత అయ్యారు. చెదరని చిరునవ్వుతో ప్రతి పేదవాడిని పలకరించే రాజన్న.. కుటుంబ సభ్యులు, అభిమానులు, పార్టీ కార్యకర్తలను శోక సంద్రంలో ముంచుతూ తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయి 14 సంవత్సరాలు గడిచిపోయాయి. తాను ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడానికి ఎంతో నిజాయతీగా, నిబద్ధతతో కృషి చేసిన వ్యక్తి వైఎస్సార్. పేద ప్రజలకు కార్పోరేట్ వైద్యం కల అనుకుంటే.. దాన్ని సైతం ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి వారి కలను నిజం చేశారు. ఉన్నత చదువులు కొనలేమని భావించిన సరస్వతీ పుత్రులకు ఫీజు రీయింబర్స్ మెంట్ వరం కల్పించిన ఘనుడు వైఎస్సార్. నిరుపేద ముస్లిం యువతకు విద్యా ఉద్యోగావకాశాల్లో ప్రత్యేక రిజర్వేషన్లు ఆయన తీసుకున్న విప్లవాత్మక నిర్ణయం. పండుటాకులకు పింఛను ఇచ్చి వారి ఆకలి తీర్చారు. తినే అన్నం మెతుకుల్లో, ఆయన కట్టించిన ఇళ్లలోనూ, తమకు పునర్జన్మ ప్రసాదించిన రాజశేఖరుడిని తలుచుకుని నేటికీ ప్రజలు కన్నీళ్లు పెడుతున్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, ఫుడ్ ప్రాసెసింగ్ చైర్మన్ కల్లూరి రామలింగారెడ్డి, రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, రాష్ట్ర ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి రాష్ట్ర దృశ్యకళలా డైరెక్టర్ సునీత అమృత రాజ్, రాష్ట్రఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు,

మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విజయ శేఖర్ రెడ్డి , జేసీసీ కన్వీనర్లు సాయిరాం రెడ్డి, దాల్మిల్ అమీర్, సలముల్లా,నంద్యాల వైసీపీ జిల్లా జనరల్ సెక్రెటరీ రైల్వే శ్రీనివాసులు, జిల్లా వైఎస్ఆర్సిపి ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ,ఎస్టి సెల్ శంకర్ నాయక్, కౌన్సిలర్స్, వార్డు ఇన్చార్జిలు, కోఆప్షన్ సభ్యులు, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు



# ఆళ్ళగడ్డ లో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు.

**-జనసేన పార్టీ సభ్యత్వం తీసుకున్న సభ్యులకు సభ్యత్వ కిట్ల పంపిణీ కార్యక్రమం**
**-కార్మికులకు అన్నదాన కార్యక్రమం**
**-ప్రజలు బాగుండాలంటే వైసిపి అధికారం నుంచి పోవాలి**

ఆంధ్ర ప్రగతి ఆళ్ళగడ్డ సెప్టెంబర్ 02:

జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో ఆళ్ళగడ్డ నియోజకవర్గ జనసేన నాయకులు మైలేరి మల్లయ్య ఆధ్వర్యంలో క్రియాశీల సభ్యులకు సభ్యత్వ కిట్ల పంపిణీ, రక్తదాన శిబిరం, పారిశుద్ధ కార్మికులకు మరియు భవన నిర్మాణ కార్మికులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి, అభిమానులతో ర్యాలీగా వెళ్లి నాలుగు రోడ్ల సర్కిల్ లో ఉన్నటువంటి మహాత్మా గాంధీ గారికి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మైలేరి మల్లయ్య మీడియాతో మాట్లాడుతూ జనసేన పార్టీకి పనిచేస్తున్న క్రియాశీలక కార్యకర్తలకు ప్రమాదంలో గాయపడితే 50 వేల రూపాయలు మరియు మరణిస్తే 5 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ కల్పించారని దేశంలో ఏ పార్టీ కూడా కార్యకర్తల కోసం ఇంత పెద్ద మొత్తం ఇన్సూరెన్స్ కల్పించలేదని తెలియజేశారు. బైక్ ర్యాలీని స్థానిక వైసీపీ ఎమ్మెల్యే పోలీసులతో బలవంతంగా అమల్లో లేని సెక్షన్ 30 ఉందని పోలీసులతో చెప్పించి కార్యక్రమాలను అడుగడుగునా అడ్డుకున్నారని అయినా జనసైనికులు ర్యాలీగా వెళ్లి మహాత్మా గాంధీ గారికి అంబేద్కర్ గారి విగ్రహాలకు పూలమాలవేసి నివాళులు అర్పించామని తెలియజేశారు. వైసీపీ నాయకుల అరాచకాలను అరికట్టాలంటే 2024లో వైసీపీ అభ్యర్థులను ఓడించాలని రాక్షస పాలనను అంతం చేయాలని జన సైనికులకు పిలుపునిచ్చారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను ఓడించే బాధ్యత జనసైనికులు తీసుకోవాలని పిలుపునిచ్చారు. జనసేన అభ్యర్థులను గెలిపించి పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రి చేసే దిశగా జనసైనికులు జనసేన పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు మైలారు శ్రీరాములు, వెంకటసుబ్బయ్య, నరేంద్ర యాదవ్, మహబూబ్ దౌల, దూదేకుల బాబు, జమాల్ బాషా, సురేంద్ర, కుమార్ ,మహబూబ్ బాషా, మద్దిలేటి యాదవ్, ఆంజనేయులు, రామాచారి, గుర్రప్ప, రాజారాం, కేశవ, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి ఆమడ దూరంలో విజయనగర్ కాలనీ.

**-ఆదోని సబ్ కలెక్టర్ గారు ఒక్కసారి విజయనగర్ కాలనీ వైపు చూడండి**

**బిఆదోని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ**

ఆంధ్ర ప్రగతి ఆదోని సెప్టెంబర్ 02:

ఆదోని నియోజకవర్గంలోని ఆదోని మున్సిపాలిటీ పరిధిలో విజయనగర్ కాలనీ వాసులు పడుతున్న ఆగచాటుల్లు పరిశీలించిన ఆదోని తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ శనివారం భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆ కాలనీవాసులు పడుతున్న ఆగ చాట్లను పరిశీలించిన అనంతరం దాదాపుగా ఆ ప్రాంతంలో 25 సంవత్సరాల నుండి విజయనగర్ కాలనీ నందు పేద ప్రజలు నివాసం ఉంటునారు ఆ కాలనీ నందు రోడ్డు, మంచినీటి పైపులేనులు, డ్రెనేజలు కూడా నేటికీ నోచుకోలేదు ఆదోని పట్టణానికి మంచి నీటి అందిస్తున్న రాంజేలా చెరువు నుండి ఆదోని మున్సిపాలిటీ ప్రజలకు నీరు అందిస్తున్న పక్కన విజయనగర కాలనీ వాసులకు మంచినీరు అందించకపోవడంతో గుడిసే ఆది కృష్ణమ్మ ఆవేదన వ్యక్తం ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని దేవాదాయ శాఖ కి సంబంధించిన కొన్ని భూములలొ ప్రత్యేక జీవోలు తెచ్చి ఇల్లు లేని నిరుపేదలకి ఇచ్చా రు కానీ విజయనగరికి కాలిన వాసులకు ప్రత్యేక ప్రత్యేక జీవోలు వర్తించవా నిరుపేద ప్రజలకు పట్టాలు ఇవ్వకపోవడం ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యమా? పాలకుల నిర్లక్ష్యమా?? అన్ని గుడిసె అది క్రిష్ణమ్మా అన్నారు ఈ విజయనగరి కాలనీ వాసుల్లో కుటుంబాలు కేవలం ఆదోని మున్సిపాలిటీ నందు మంచినీటి ట్యాంకర్ నాలుగు రోజులకి ఒక్క ట్యాంకర్ రావడం బాధాకరం అన్నారు ఇప్పటికైనా ఆదోని ప్రభుత్వఉన్నతాధికారులు ఆ కాలనీ వాసులు కష్టాలను గుర్తించి వెంటనే ఆ కాలనీ వాసులకు మంచినీటి పైపులైన్లు డ్రైనేజీలు వేయించాల్సిందిగా కోరడమైనది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు గుడిసె శ్రీరాములు



వడ్డేమాన్ గోపాల్ మాజీ ఎంపీపీ మురళి, గుడిసె లక్ష్మయ్య, సయ్యద్ వసీం ఖాద్రి, జిల్లా తెలుగు యువత నాయకులు గుడిసె రామకృష్ణ, సాదిక్ వలి, బాబురావు, ధనాపురం నాగిరెడ్డి మండగిరి నాగేంద్ర, భరత్, ఇందిరానగర్ వీరేష్, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.


## కొత్తపల్లి లో వైయస్సార్‌ను

# పట్టించుకునే వారు లేరా?

**- నేడు దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి .**

**-సీనియర్ న్యాయవాది తాతి రెడ్డి తులసిరెడ్డి పార్టీ మారడంతో పట్టించుకోని స్థానికులు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 02 :
దేశంలో పార్టీలకు అతీతంగా పేరున్న ,పేద ప్రజల హృదయాల్లో నిలిచిన మనసున్న మారాజు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి.పేద ప్రజల గుండెల్లో శాశ్వితంగా నిలిచి,అందరికీ దూరమై 14 ఏళ్లు గడుస్తున్నా ప్రజల హుదయాల్లో నేటికీ కొలువై వున్నారు. అలాంటి జన నేతను నంద్యాల మండలం కొత్తపల్లి గ్రామంలో నేతలు వర్ధంతిని విస్మరించినట్లు తెలుస్తోంది.ఏదో మేము వున్నట్లుగా ఎవరో ఆయన విగ్రహానికి పూలదండ వేశారో,గతంలో వున్న దండనో అర్థం కానీ పరిస్థితి.నంద్యాల నియోజకవర్గం లో ఎన్నికల్లో ఏ పార్టీ నాయకులైన మొదట ప్రచారం కొత్తపల్లి నుంచే మొదలు పెడతారు.2014 నుంచి ఒక



ఏడాది మినహాయించి ప్రజలు వైయస్ ఆర్ కుటుంబాన్ని ఆదరిస్తున్నారు.ఆయన చలువతో మంత్రులు,ఎమ్మెల్యే పదవులు పొంది పేరుతో పాటు కోట్లు గడించారు.వైయస్సార్ అకాల మృతితో ఆయన కుమారుడు ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలు తండ్రి జ్ఞాపకాలను మరచిపోకుండా ప్రతి గ్రామంలో వైయస్ ఆర్ విగ్రహాలను ప్రతిష్ట చేశారు.ప్రజలు ఆయన జయంతి,వర్ధంతి వేడుకలు జరుపుకునే వారు. అటు వైయస్ కుటుంభం ఇటు శిల్పా కుటుంబాన్ని నమ్ముకున్న సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి పార్టీలో న్యాయం జరగకపోవడంతో తెలుగుదేశం పార్టీలో భారీ వాహనాలతో నారా లోకేష్ సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఆయన లేని లోటు నేడు వైయస్సార్ వర్ధంతి రోజు కొట్టొచ్చినట్లు గా కనపడుతుంది.ఆ గ్రామంలో ఇటీవల కొందరు వైసిపి లో చేరినా వర్ధంతిని పట్టించుకోకపోవడంతో దురదృష్టమైన విషయమని ప్రజలు చర్చించుకుంటున్నారు.పదవులు పొందిన నేతలు సైతం విస్మరించడం విశేషం.

## దివంగత మాజీ ముఖ్యమంత్రి మహానేత వైఎస్అర్‌కు ఘన నివాళులు.

ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ సెప్టెంబర్ 02:
దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి రైతుల పాలిటి దేవుడు పేదలపాలిటీ ఆపద్బాంధవుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ పేద, బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ విద్య, వైద్యంకు పెద్దపీట వేశారన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిన వైఎస్సార్ పేద, మద్య తరగతి ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. రాజన్న అడుగుజాడల్లో మన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నవరత్నాలులో భాగంగా మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. విద్య, వైద్యంకు అధిక ప్రాధాన్యత



ఇస్తూ పాఠశాలల్లో నాడు-నేడు, విద్యా దీవెన, అమ్మ ఒడి తదితర పథకాలను, ఆరోగ్య శ్రీ పథకాన్ని మరింత విస్తరించి పేద వారికి అండగా నిలిచారని ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం అన్నారు.
అర్హులు ఎవ్వరూ సంక్షేమ పథకాలు అందకుండ మిగిలిపోకూడదన్న కృతనిశ్చయంతో వైసీపీ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాయక్ నజీర్ వైసీపీ సీనియర్ నేత అబ్దుల్ సలాం సర్పంచ్ లక్కాకుల సాలమ్మ చంద్ర వైస్ ప్రెసిడెంట్ ఇంతియాజ్ ఆలయ చైర్మన్ డి తిమ్మరాయుడు దుర్నిపాటి రఫీ ఎంపీటీసీలు వార్డు మెంబర్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సచివాలయ కన్వీనర్లు గ్రామ వార్డు సచివాలయ వాలంటరీలు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వి ఓ ఏ ల సమస్యలపై జరిగే ధర్నాను జయప్రదం చేయండి

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 02:
సి ఐ టి యూ ఆధ్వర్యంలో వి ఓ ఏ ల సమస్యలపై ఈనెల 5న పిడి కార్యాలయం దగ్గర జరిగే ధర్నాను జయప్రదం చేయాలని విఓఎల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బాలవెంకట్,పట్టణ కార్యదర్శి టి.శివరాం పిలుపు నిచ్చారు.శనివారం స్థానిక మోటార్ వర్కర్స్ యూనియన్ సిఐటియు కార్యాలయం లో విఓఎల సంఘం మండల కమిటీ సమావేశం కోశాధికారి మధుసూదన్ నాయుడు అధ్యక్షతన జరిగింది.సిఐటియు జిల్లా నాయకులు భాస్కర్,మండల అధ్యక్షులు పి.రామాంజనేయులు, విఓఎల సంఘం జిల్లా నాయకులు శంకరయ్య,పుల్లయ్య,మండల నాయకులు గుండాలయ్య, లక్ష్మణ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఓఏలు అనేక సంవత్సరాలుగా వెలుగు విభాగంలో పనిచేస్తూ గ్రామీణ పేదరిక నిర్మూలన కోసం,పేదల సంక్షేమం కోసం,గ్రామాలలోని పేద మహిళలను పొదుపు సంఘాల ద్వారా సంఘటితం చేసి వారిని బలోపేతం చేయడం ద్వారా జీవనోపాధి పొందేలా,వారు వ్యక్తిగత వ్యాపారాలు స్థాపించుకొని వ్యాపారవేత్తలుగా ఎదిగేటందుకు ప్రభుత్వం నుండి అందే సంక్షేమ,ఆర్థిక ప్రయోజనాలు ప్రజలకు అందేలా కృషి చేస్తూ మహిళా సాధికారతలో ప్రభుత్వానికి కూడా మంచిపేరు తెస్తున్నారని అయితే వారు మాత్రం చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారన్నారు.కనీస గుర్తింపు వేతనాలు లేని పరిస్థితులలో ఎన్నో సంవత్సరాలు పని చేశారని రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు చేసిన పోరాటాల ఫలితంగా విఓఏ లుగా గుర్తింపుతో పాటు వేతనాలు కూడా సాధించుకోవడం జరిగిందన్నారు.కానీ ప్రస్తుత ధరలతో పోల్చితే వస్తున్న వేతనాలు ఏ మాత్రం చాలడం లేదన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా విఓఏ లకు చేసిన వాగ్దానాలు అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు గడిచినా అమలు చేయలేదని ఇప్పటికైనా అమలు చేయాలని డిమాండ్ చేశారు.విఓఏల 3 సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సి.బి.ఓ.హెచ్.ఆర్ పాలసీ అమలు చేయాలని,10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,విఓల మెర్జ్ ఆపాలని,అన్ని రకాల బకాయిలు చెల్లించాలని,వేతనాల చెల్లింపు చెక్కులపై సీసీ,ఏపిఎం సంతకాలు లేకుండా చూడాలని,రికవరీ పేరుతో వేతనాలలో కోతలు విధించడం ఆపాలని,అధికారపార్టీ నాయకుల వేధింపులు అరికట్టాలన్న ప్రధాన డిమాండ్లతో పిడి కార్యాలయం దగ్గర ధర్నా చేపడుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సునీత,అనురాధ,రంగమ్మ, సరోజ,రాధాకృష్ణ,పాండు,ఆంజనేయులు,రవి తదితర విఓఏలు పాల్గొన్నారు.





## సిపిఎం పార్టీ నిరసన కార్యక్రమం.

ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు సెప్టెంబర్ 02:
బండి ఆత్మకూరు మండలం, సింగవరం సచివాలయం ఎదుట రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ విధానాలు ప్రజా వ్యతిరేక విధానాలుగా ఉన్నాయని, ధరలు నిత్యావసర వస్తువుల సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోవడం .పెట్రోలు డీజిల్ చార్జీలు పెంచడం, కరెంటు చార్జీలు పెరగడం వలన ప్రజా సంక్షేమ పథకాలు నిలిచిపోతున్నాయని , రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షల కోట్లు అప్పు చేసిన ప్రభుత్వ ఆస్తులు అప్పనంగా కార్పొరేట్ సంస్థలకు కట్ట పెడుతూ, సకాలంలో ఉద్యోగుల జీతాలు కూడా చెల్లించడంలో విఫలమైందని, పారిశుద్ధ పనులు నిర్వహించే స్వచ్ఛ కార్మికులకు కూడా జీతాలు అందలేదని విద్యా ఉద్యోగ అవకాశాలు కనుమరుగయ్యాయని సచివాలయ ఆర్ బి కే సెంటర్ నందు కావలసిన ఎరువులు క్రిమిసంహారక మందులు అందుబాటులో లేవని ప్రభుత్వం తమ విధానాలు మార్చుకొని ప్రజా సంక్షేమం కొరకు పాటుపడాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగుతాయని హెచ్చరించారు సింగవరం సచివాలయ కార్యదర్శి గారికి వినతి పత్రం సమర్పించడం అయినది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు టి రామచంద్రుడు పార్టీ సభ్యులు రంగమ్మ రాయలమ్మ రమణయ్య స్వచ్ఛభారత కార్మిక నాయకులు ఎం ధర్మరాజు ఏసేపు ప్రజా నాయకులు అన్య పోగు బాలు వెంకటేశులు పాల్గొన్నారు.

## మిమ్మల్ని మరువలేక పోతున్నాం రాజన్న.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 02:
దివంగత నేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా నంద్యాల ఎమ్మెల్యే శ్రీ శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన 14వ వర్ధంతి కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ వర్ధంతి వేడుకల్లో ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ విశాఖ భాషా మార్క్ ఫీడ్ చైర్మన్ పి పి నాగిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మా బున్నీసా, వారితోపాటు గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, వైఎస్ఆర్సిపి జోనల్ ఇన్చార్జి బిలావత్ శంకర్ నాయక్ మానుపాటి అంజి పాల్గొని రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.




## గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన వైస్సార్ వర్ధంతి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 02:



గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం నంద్యాల పట్టణం కార్యాలయంలో గ్రామీణ వైద్యుల ఆధ్వర్యంలో వైఎస్సార్ 14వ వర్ధంతిని ఘనంగా నిర్వహించినట్లు గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్. నాగేశ్వరరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఆర్. నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల కొరకు జీవో నెంబర్ 429 ద్వారా శిక్షణా కార్యక్రమం నిర్వహించి గ్రామీణ వైద్యులను గుర్తించిన మహానేత వైయస్సార్ గ్రామీణ వైద్యుల హృదయాలలో శాశ్వతంగా నిలిచిపోయిన మహానేత వైయస్సార్ అని తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్సార్ నాయకులు సాయిరాం రెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి దస్తగిరి పర్ల, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేశ్వరరావు, వర్కింగ్ సెక్రటరీ యాకూబ్, గౌరవ సలహాదారు రమేష్, ఉపాధ్యక్షులు సొహైల్, పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు, సుబ్బరాయుడు,సీతారాం, ఈశ్వర్, సింగ్, మధు,ఉబెదుల్లా, రఫీ పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు.

ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 02:
మహానంది మండలం బుక్కాపురం గ్రామ రైతు భరోసా కేంద్రం వద్ద మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగాశ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ముందుగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం నూతనంగా మంజూరైన పింఛన్లను మండల అధికారులు, నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మంచి సుపరిపాలన అందజేసిన స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి అని, ఆయన ప్రజలు మన్ననలు పొందాలని దీనిలో భాగంగానే తన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి సేవలు అందిస్తున్నా తీరు ఎంతగానో గర్వ పరుస్తుందని తెలిపారు. పేద, బడుగు బలహీన వర్గాల వారి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని, జడ్పిటిసి కెవిఆర్ మహేశ్వర్ రెడ్డి, మహానంది దేవస్థానం చైర్మన్ కొమ్మా మహేశ్వర్ రెడ్డి, గాజులపల్లె కొండా మధుసూదన్ రెడ్డి, రవి స్వామి, మండల వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

